# రైతుల్లో వెల్లువెత్తుతున్న ఆగ్రహావేశాలు



**గద్వాల-నవభూమి :** జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోళి మండలంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడితే బంగారు పంటలు పండే భూములు నాశనం కావడంతోపాటు, నీరు కలుషితమై, ప్రజలు, మూగజీవాలు రోగాల బారిన పడతారని, పచ్చని పంటలు, పల్లెలను నాశనం చేసే ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం మా గ్రామాల పరిధిలో ఏర్పాటు చేయవద్దంటూ ఓ వైపు 12 గ్రామాల రైతులు, ప్రజలు ఏకతాటిపైకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. అయితే కంపెనీ యజమాన్యం పోలీసు అధికారులు కవ్వింపు చర్యలకు పాల్పడడంతోపాటు ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడంతో వారు తిరగబడ్డారు.దీంతో విధిలేని పరిస్థితుల్లో కంపెనీ యాజమాన్యం అక్కడ నుంచి క్యాంప్ ఖాళీ చేసి వెళ్లి పోయింది. ఇక కంపెనీ పీడ పోయిందని, గ్రామాల్లోని ప్రజలు ప్రశాంతంగా ఉంటూ తమ పొలాల్లో విత్తులకు సిద్ధమవుతున్న వేళ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఇథనాల్ ఫ్యాక్టరీ పెట్టుడే అని మంగళవారం బాంబు పేల్చారు.దీంతో ఆయా గ్రామల ప్రజలు మంత్రి మాటలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ప్రజల మద్దతు లేనిది ఎలా ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారో మేము చూస్తామని అంటున్నారు. గ్రామసభలు పెట్టకుండా, ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రభుత్వంతోపాటు పాలకులు యాజమాన్యానికి కొమ్ము కాస్తే చూస్తు ఊరుకోమని 12 గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఒక సారి యాజమాన్యం బౌన్సర్లను తీసుకొచ్చి రైతులను, ప్రజలను కొట్టించే ప్రయత్నం చేస్తే ఎటువంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో మంత్రి ఆలోచించాలన్నారు.

# తాళ్లగడ్డ జడ్పీహెచ్ఎస్ ప్రహరీ గోడ నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి జూన్ 13:-** మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎంతో కాలంగా ప్రహరీ గోడ సరిగా లేక విద్యార్థిని ఇబ్బంది పడుతుండడంతో నేడు బడిబాట కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, దాతలు కాంగ్రెస్ నాయకులు బంటు లక్ష్మీనారాయణ సహకారంతో నిర్మిస్తున్న ప్రహరీ గోడ శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫామ్ అందజేశారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అలాగే ఉపాధ్యాయులందరూ మంచి విద్యను అందిస్తూ పిల్లలను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎల్. బాలునాయక్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# లోటస్ హాస్పిటల్ ప్రారంభించిన మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్

### ప్రజల అభిమానాలు పొందాలి:మాజీ మంత్రి జానారెడ్డి





**మిర్యాలగూడ నవభూమి జూన్ 13:** సామాన్యులకు అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించి మిర్యాలగూడ ప్రాంత ప్రజల అభిమానం పొందాలని మాజీ హెూం మంత్రి కుందూరు జానారెడ్డి కోరారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో శుక్రవారం లోటస్ హాస్పిటల్ ను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ యాజమాన్యం నమ్మకమైన వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, హాస్పటల్ ఎండీ కొండ రాంబాబు, డాక్టర్లు సంజయ్ కుమార్, జగదీశ్ రెడ్డి, నాగేశ్వరరావు, డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి, అరుంధతి పాల్గొన్నారు.

# ప్రకాశ్ నగర్‌లో అంగన్వాడీ బాట

**మిర్యాలగూడ నవభూమి జూన్ 13:-** మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో అమ్మ మాట - అంగన్వాడీ బాట ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో ఎన్ఎస్పి క్యాంపు సెక్టార్, ప్రకాశ్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. అమ్మమాట - అంగన్వాడీ బాట కార్యక్రమంలో సూపర్ వైజర్ లీలాకుమారి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించబడే ప్రీ స్కూల్ విద్యను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని , అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అన్ని రకాల సదుపాయాలున్నాయని, ప్రీ స్కూల్ బుక్స్ (ఎల్కెజి, యుకెజి) సామాగ్రీ, ఆట పాటల ద్వారా పిల్లల సృజనాత్మకను మెరుగుపరుస్తూ అంగన్వాడీ ప్రీ స్కూల్ విద్య పైన తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది.అందరూ తల్లులు మా అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించబడే నాణ్యమైన ప్రీ స్కూల్ విద్యను తప్పనిసరిగా సద్వినియోగపరుచుకోవాలని వివరిస్తూ అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల టీచర్లు తమ ఆహ్లాదకరంగా, పండుగ వాతావరణంలో పిల్లలకు పూలిచ్చి అంగన్వాడిలోకి ఆహ్వానించారు. బడిబాట నినాదాలతో అమ్మ మాట- అంగన్వాడీ బాట ర్యాలీ నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులను అంగన్వాడీ కేంద్రాలకు ఆహ్వానించారు. అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటి పోషణ వాటిక ను అభివృద్ధి చేయాలని, కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకోవాలని వివరించారు. తల్లులు ప్రీ స్కూల్ పిల్లలను అంగన్వాడీ లోనే చేర్పించాలని పిల్లల నమోదు హాజరు శాతం పెరగాలంటే తల్లిదండ్రుల సహకారం ఎంతైన అవసరం వుందని, పౌష్టికాహారం ప్రాముఖ్యత వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్పి క్యాంపు సెక్టార్ సూపర్వైజర్ లీలా కుమారి అంగన్వాడీ టీచర్స్ ఎం.రాణి, శారద, కె.పార్వతమ్మ, ఏ.కోమా, హెల్పర్ సౌందర్య ఎఎల్ఎంఎస్సి కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.



# ప్రశ్నార్థకంగా కల్వకుర్తి గ్రంథాలయం

- ◆ శిథిలవస్థకు చేరుకున్న పట్టించుకోరా..! ◆ అసలే వర్షాకాలం భయాందోళనలో పాఠకులు
- ◆ మరమ్మతులు చేయిస్తామని నెలలు గడుస్తున్నా... ◆ పట్టించుకోని సంబంధిత అధికారులు



**కల్వకుర్తి,జూన్ 13,నవభూమిన్యూస్:-** విజ్ఞానపు భాండాగారాలుగా గ్రంథాలయాలు ఎంతో ప్రసిద్ధి.అంతేగాక వాటిని ఆధునిక దేవాలయాలుగా మిక్కిలి కొనియాడతాం. లైబ్రరీ పదం వింటేనే ప్రపంచంలోనే మేధావులైన'ఐన్ స్టీన్, అంబేద్కర్,స్టీఫెన్ హాకింగ్' లాంటి వాళ్లు గుర్తొస్తారు. సామాన్యులు సైతం పోటీ పరీక్షల అభ్యర్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడంలో, మానవ సమాజంలో సమూల మార్పులకు పూల బాటలు వేస్తాయి.అంతటి ప్రాముఖ్యత గల ప్రభుత్వ గ్రంథాలయం శిథిలావస్థకు చేరింది. ఎండకు ఎండి, వానలో తడిసి కూలే స్థితికి చేరుకున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. విలువైన పుస్తకాలు తడిసి ముద్దవుతున్నాయి. కోట్లు వెచ్చించినా తిరిగిరాని జ్ఞాన సంపద పాడవుతోంది. ఇందుకు ప్రత్యేక నిదర్శనంగాకల్వకుర్తి గ్రంథాలయ దుస్థితే అద్దం పడుతోంది.పదిమందికి విజ్ఞానాన్ని అందించేందుకు గతంలో మండలానికో గ్రంథాలయాన్ని నిర్మించారు.తర్వాతవాటి బాగోగులు పట్టించుకోకపోవడంతో అవి నేడు ప్రాణాలు తీసేలా తయారయ్యాయి.మండల కేంద్రమైన కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం ఎప్పుడు కూలుతుందోనన్న స్థితిలో ఉంది. పెచ్చులు ఊడిపోయి నెర్రలు వారిన గోడలు స్లాబ్ పెచ్చులు వుడి సీకులు కనిపిస్తున్నాయి.కిటికీలు కూడా సరిగ్గా లేని దుస్థితిలో గ్రంథాలయం కనిపిస్తుంది. పేద మధ్య తరగతి నిరుద్యోగులు స్టడీ హాళ్ళకి సరిపడా డబ్బులు లేక గ్రంథాలయాన్ని ఆసరాగా చేసుకుని చదువుకునేవారు ఎందరో ఉన్నారు.అయితే నిత్యం గ్రంథాలయానికి వచ్చే పాఠకులు భయాందోళనకు గురవుతున్నారు. కొంతమంది రావడం మానేశారు.అధికారులు పలుమార్లు శిథిల భవనాన్ని చూసి వెళుతున్నారే తప్ప కనీసం భవనానికి మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించడం లేదు.గతంలో చరవాణి ద్వారా గ్రంథాలయ చైర్మన్ తో మాట్లాడగా మరమ్మతుల కోసం ఎంత ఖర్చవుతుందో అంచనా వేయడం జరిగిందని త్వరలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.కానీ నేటికీ ఏడేసిన గొంగడి ఆడనే ఉన్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి కొత్త నిర్మాణం లేదా మరమ్మతులైన చేపట్టాలని గ్రంథాలయ పాఠకులు కోరుకుంటున్నారు.

### స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో

# సండ్రలగూడెంలో సామూహిక అక్షరాభ్యాసం





**మహబూబాబాద్ టౌన్ జూన్ 13, నవభూమి ప్రతినిధి:** సాంప్రదాయాల పరిరక్షణతోపాటు సుదీర్ఘకాలంగా నిలిచిన విద్యా మూల్యాలను సంరక్షిస్తూ, గ్రామీణ బాలబాలికల్లో విద్యపట్ల ఆసక్తిని పెంపొందించేందుకు స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఎంతో ప్రయోజనకరమైన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సొసైటీ ఆధ్వర్యంలో సండ్రలగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా గ్రామ విద్యా వాతావరణం విద్యార్థుల శబ్దాలతో, తల్లిదండ్రుల ఉత్సాహంతో నిండిపోయింది. చిన్నారులు మొదటి సారిగా వర్ణాల మార్గంలో అడుగులు వేస్తుండగా, వారి పక్కనే తల్లిదండ్రుల ఆశాభావాలు స్పష్టంగా కనిపించాయి. కార్యక్రమానికి స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులకు విద్యా ప్రారంభం చాలా విశిష్టమని పేర్కొన్నారు. వారు పిల్లల చేత మొట్టమొదటి అక్షరాన్ని రాయించగా, విద్యార్థుల ముఖాలలో చిరునవ్వులు వెల్లివిరిచాయి.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు అనసూర్య, సుజాత, కంబాలపల్లి నుండి వచ్చిన ఉపాధ్యాయులు కె. శ్రీనివాస్ రావు, సతీష్ కుమార్, సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, గ్రామ మాజీ సర్పంచ్ జక్క లక్ష్మయ్య, అంగన్‌వాడి సిబ్బంది, ఉపాధ్యాయులు నీరజ, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.అక్షరాభ్యాసాన్ని కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, విద్యారంభానికి శుభపూర్వక సంకేతంగా మార్చిన ఈ కార్యక్రమం పిల్లల్లో విశ్వాసం కలిగించడంతో పాటు, గ్రామస్తుల్ని విద్యాభివృద్ధి పట్ల మరింత చైతన్యవంతులుగా మార్చింది. పిల్లల భవిష్యత్తు దిశగా మొదటి అడుగు వేసిన ఈ సంఘటన, గ్రామంలో విద్యా విలువలను మరింత బలోపేతం చేస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా పిల్లలకు చిన్నపాటి బహుమతులు అందజేయడం, తీపి ప్రసాదాల పంపిణీ వంటి కార్యక్రమాలు కూడా చేపట్టారు. గ్రామ స్థాయిలో ఇలాంటి చైతన్యపర కార్యక్రమాలు గ్రామ విద్యా స్థాయిని పెంపొందించడంలో ముఖ్య భూమిక వహిస్తాయని విద్యావేత్తలు పేర్కొన్నారు.

### పుట్ట మదూకర్ చేసిన వ్యాఖ్యలను

# తీవ్రంగా ఖండిస్తున్నాం

◆ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం



**కాటారం,జూన్ 13 నవభూమి ప్రతినిధి:** మంథని నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే,కమాన్ పూర్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు పుట్ట మదూకర్ గురువారం రోజున మంథని పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పైన,కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన చేసిన వ్యాఖ్యలను కాటారం మండల కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ..గురువారం రోజు మంథని లో పుట్ట మదూకర్ మాట్లాడిన తీరు చూస్తుంటే వారికి మతి భ్రమించి మాట్లాడి నట్టుగా స్వయంగా కన బడుతుంది అని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలను బానిసలు అని సంబోధిస్తూ,కాంగ్రెస్ పార్టీ నాయకులకు శ్రీధర్ బాబు ఏ పదవులు ఇవ్వడం లేదు అని,వారు వారి కుటుంబ సభ్యులు పదవులను అనుభ విస్తున్నారని,వారు మాట్లాడిన తీరు చూస్తుంటే నవ్వొస్తుందని,కుటుంబ పాలన ఎవరిదో ఈ మంథని నియోజక వర్గ ప్రజలందరికీ తెలుసు అని ధ్వజమెత్తారు.అధికారంలో ఉన్నప్పుడు నువ్వు ఎమ్మెల్యేగా,మీ భార్య మున్సిపల్ చైర్మన్ గా,మీ అల్లుళ్ళు ఒక్కోక మండలంలో రాజ్యమేలిన విషయాన్ని మర్చిపోయి మాట్లాడుతున్నారని, నువ్వు ఏదైతే కాంగ్రెస్ సీనియర్ నాయకులు అని చెప్పిన వ్యక్తులు ఉన్నారో వారు కాంగ్రెస్ పార్టీలో రకరకాలుగా పదవులు అనుభవించిన వారేనని అన్నారు.ఏ ఒక్కరు కూడా పదవులు లేకుండా ఉన్న చరిత్ర లేదని గుర్తు చేస్తూ నీకు కూడా రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ శ్రీపాద రావు, శ్రీధర్ బాబు అన్న విషయాన్ని మర్చిపోయి.మాట్లాడుతున్నారని హెచ్చరించారు.నువ్వు అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు సంబంధించిన నాయకులకు గాని, కార్యకర్తలకు గాని పదవులు ఇచ్చిన చరిత్ర లేదని గతంలో మార్కెట్ మార్కెట్ కమిటీ చైర్మన్,సింగిల్ విండో చైర్మన్లు, కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ పదవులు ఏ వర్గానికి చెందిన నాయకులు అనుభ వించారో గుర్తు తెచ్చుకోవాలని అన్నారు.గత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం ఈ మంథని నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేసినటువంటి శ్రీనుబాబు చేసిన సేవలను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పిస్తే మీ వెన్నులో వణుకు పుడుతుందా అని మేము ప్రశ్నిస్తున్నాం అని పేర్కొన్నారు.శీను బాబు కు పదవి వస్తే రానున్న రోజుల్లో ప్రజా క్షేత్రంలో పుట్ట గతులు ఉండవని భయంతో మీరు మాట్లాడు తున్నారని మాకు అర్థం అవుతుందని,మీరు కాంగ్రెస్ పార్టీ నాయకుల గురించి,కార్యకర్తల గురించి మాట్లాడే ముందు మీ పార్టీలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కష్టపడి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి అనేక మందిని మీరు టిఆర్ఎస్ పార్టీకి వచ్చిన తర్వాత మీరు ప్రభుత్వంలోకి ఏర్పడిన తర్వాత వారిని అనగదొక్కిన చరిత్ర మీదని,మీ పార్టీలో ఏ ఒక్క బహుజనులకు పదవులు ఇచ్చిన చరిత్ర మీకు లేదని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ సోదరులందరికీ శ్రీధర్ బాబు,శీను బాబులు సముచిత స్థానం కల్పిస్తూ వారికి ఉన్నత పదవులు ఇస్తున్నారని తెలియజేస్తూ ఇలాంటి వ్యాఖ్యలు శ్రీధర్ బాబు పైన గాని,శ్రీను బాబు పైన గాని,దుద్దిల్ల కుటుంబం పైన గాని ఇలాంటి వ్యాఖ్యలు ఇంకో సారి చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మీ ఇంటిని ముట్ట డించడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మంథని నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీమల సందీప్,కాటారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్,కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,కాటారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు అంగోతు సుగుణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు డాక్టర్.సుజాత, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టే శ్రీహరి,కొట్టే ప్రభాకర్,ఆత్మకూరి కుమార్ యాదవ్,సింగిరెడ్డి మదూకర్,కడారి విక్రమ్,భూపెల్లి రాజు,చీర్ల తిరుపతి రెడ్డి,తెప్పెల ప్రభాకర్,దేవేందర్,అంగజాల అశోక్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్పి క్యాంపు యుపిఎస్‌లో అక్షరాభ్యాసం



**మిర్యాలగూడ నవభూమి జూన్ 13:-** ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత చదువులు, చదివి ప్రభుత్వం నిర్వహించిన పోటీ పరీక్షలలో మంచి ర్యాంక్ లు సాధించిన వారు ఉపాధ్యాయులుగా కొనసాగుతున్నారని, వారి శిక్షణ లో చదువుకొనే విద్యార్థులు ప్రతిభవంతులుగా రాణించ గలుగుతారని ఎన్ఎస్పి క్యాంపు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాస్యా నాయక్ అన్నారు. బడిబాటలో భాగంగా శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు లతో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ నిరుపేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ప్రయివేట్ పాఠశాలలో కష్టపడి సంపాదించిన సొమ్మును తమ పిల్లల చదువుల పేరుతో నాశనం చేసుకోకుండా నాణ్యమైన, ఆహ్లాధకర, స్నేహ పూర్వక వాతావరణంలో బోధించే ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించి తమ డబ్బులను ఆదా చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు జి.సుదర్శన్రెడ్డి, వి.జానయ్య మాట్లాడుతూ పాఠశాల లో సుశిక్షతులైన 10 మంది ఉపాధ్యాయులున్నారని కంప్యూటర్ విద్యను అందించనున్నామని, ప్రొజెక్టర్ ద్వారా బోధనకు అవకాశం ఉందన్నారు, గత సంవత్సర%శీ% తమ వద్ద చదివిన వీసం కిరణ్ తేజ్ గురుకుల పోటీ పరీక్షలలో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించారన్నారు. ఉచితంగా 2 జతల యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, నాణ్యమైన, పుష్టికర మధ్యాహ్న భోజనం అందజేయడం, అన్ని రంగాలలో రానించుటకు, సాంస్కృతిక, క్విజ్, వ్యాసరచన, వకృత్వ, ఆటలపోటీలు ఎన్ఎస్పి క్యాంపు పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని, ప్రవేశాలు ప్రారంభమయ్యాయని విద్యార్థిని, విద్యార్థులు అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇందిరా, ఆదిలక్ష్మి, ఉషారాణి, యుగంధర్, ఉమా మహేశ్వరీ ఆఫీస్ సభార్డినేట్ భూలక్ష్మి, వాసు, మదారమ్మ, విద్యార్థిని, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన ఎన్ఎస్పి క్యాంపు క్వార్టర్స్ కూల్చిండి..లేకుంటే కూలుస్తాం

### నీటిపారుదల ఇఇకి నోటీసు-మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, టిపిఎస్ అంజయ్య





**మిర్యాలగూడ నవభూమి జూన్ 13:-** మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపులోని శిథిలావస్థ, కూలే స్థితిలో ఉన్న కార్యాలయ భవనాలు, నివాస క్వార్టర్స్ భవనాలు కూల్చేయనైనా కూల్చాలని, మరమ్మతులైన చేయాలని క్యాంపు నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు నోటీసు పంపినట్టు మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అంజయ్య తెలిపారు. 10 రోజుల క్రితం పట్టణంలో 60 సంవత్సరాల క్రితం నిర్మించిన కూలే స్థితిలో ఉన్న సుమారు 25 శిథిలావస్థలో ఉన్న భవన యజమానులకు నోటీసు ఇచ్చినట్టు వారు తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం, ఎడమ కాలువ కాల్వల నిర్మాణ సమయంలో సుమారు 70 సంవత్సరాల క్రితం సుమారు 400 కార్యాలయ భవనాలు, కార్యాలయ భవనాలు నిర్మించారు. ప్రస్తుతం ఎన్ఎస్పీ క్యాంపులో నివాస క్వార్టర్స్, కార్యాలయ భవనాలు మొత్తం సుమారు 400 వరకు ఉన్నాయి. వాటిలో 50 శాతం భవనాలు శిథిలమై పోతున్నాయి. మరమ్మతులు చేసిన పాపాన పోలేదు. వాటిలో నివాసముంటున్న ఎన్ఎస్పి, ఎన్ఎస్పి యేతరులు కొంత మంది రిపేర్ చేసుకొనగా కొంత మంది యధావిధిగా ఉంచారు. కొన్ని క్వార్టర్లు కూలిపోతున్నాయి. దీంతో వర్షాకాలంలో కూలి పోయే భవనాలు గుర్తించే పనులు టౌన్ ప్లానింగ్ అధికారులు చేపట్టి ముందుకు సాగుతున్నారు. వారు కూల్చుకుంటే తాము కూలుస్తామని హెచ్చరికలు నోటీసులు ఇచ్చారు, ఇస్తున్నారు.

# సిఐటియు పోరాట ఫలితమే రెడ్డీస్ ల్యాబ్ కార్మికులకు రూ.13,030 వేతన పెంపు

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ నవభూమి, జూన్ 13 :-** కార్మికుల సంక్షేమాని కోసం సిఐటియు రాజీలేని పోరాటాల నిర్వహిస్తుందని దానిలో భాగంగానే డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ యూనిట్ ఫైవ్ పెద్దదేవులపల్లిలో పర్మినెంట్ కార్మికులకు ఉన్న వేతనం పైన 13,030 రూపాయలు పెంచుతూ అగ్రిమెంట్ చేయడం జరిగిందని ఎక్స్ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. హైదరాబాదులో జెసిఎల్ సమక్షంలో ఒప్పందం చేసుకుని పరస్పర ఒప్పంద పత్రాలు తీసుకోవడం జరిగిందన్నారు. యూనిట్ ఫైవ్ యాజమాన్యం కృష్ణారావు వంశీకృష్ణ, అంజయ్య చర్చలో పాల్గొన్నారని తెలిపారు. యాజమాన్యాలు కార్మికులు హక్కులను విధులను గుర్తిస్తే ఎంతటి విజయాలైన సాధించవచ్చున్నారు.జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున హాజరై సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ శ్రీను, ఎస్ వేణుగోపాల్, సత్యనారాయణ, ప్రసాద్, సింగం సైదులున్నారు.





# మోగిన బడి గంట

**మహబూబ్‌నగర్-నవభూమి :**వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఉల్లాసంగా.. ఉషారుగా పాఠశాలలకు రావడం కన్పించింది. తన స్నేహితులతో సరదాగా మాట్లాడుతూ వేసవి సెలవులను ఎలా గడిపారో ఒకరికి ఒకరు చెప్పుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. చాలా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు చాలా పలుచగా, మరికొన్ని పాఠశాలల్లో విద్యార్థుల కంటే ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా కన్పించింది. ఇంకొన్ని పాఠశాలకు హాజరైన విద్యార్థులకుఉపాధ్యాయులు పూలతో స్వాగతం పలికారు. పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసి కొత్త అడ్మిషన్లతో హడావుడి కనిపించింది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మోడ్రన్ హైస్కూల్‌లో బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం, పాఠశాలల పునః ప్రారంభోత్సవం, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం, న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి వి.ఈశ్వరయ్య హాజరయ్యారు. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.

## నిక్షయ్ సివిర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

### వైద్యాధికారి డాక్టర్ స్రవంతి



**పెన్‌పహాడ్ ప్రతినిధి జూన్ 13 ( నవభూమి ):**పెన్ పహాడ్ మండలాన్ని టిబి లేని మండలం గా తీర్చిదిద్దాలి అని డాక్టర్ స్రవంతి అన్నారు. శుక్రవారం దోసపాడు గ్రామంలో టిబి , షుగర్, బిపి వ్యాధుల నివారణకై సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల దోస పహాడ్ గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో దోస పహాడ్‌లో ప్రత్యేక క్యాంపు నిక్షయ్ శివిర్-2క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ క్యాంప్ లో 33 మంది నుండి కళ్ళే (తెమడ) నమునాలను సేకరించి సిబినాట్ ల్యాబు కు పంపడం జరిగింది అని తెలిపినారు. క్యాంపుకు వచ్చినవారికి షుగర్, రక్త పరీక్షలు చేయడం జరిగింది అన్నారు. క్షయవ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా నివారణ చర్యలు(తగు జాగ్రత్తలు)తీస్కోవాలని, మరియు వారం రోజులుగా రాత్రి పూట జ్వరం, ఎడతెర్పి దగ్గు, తేమడలో రక్తపు చారలు రావడం,ఆకలి మంద గిచడం,బరువు తగ్గటం వంటి లక్షణాలలు ఉన్నచో అనుమానిత క్షయ లక్షణాలు గా గుర్తించి మీ సమీప ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్ లను సంప్రదించండి లేదా ప్రాథమికఆరోగ్యకేంద్రం పెన్పహాడ్ లో సంప్రదిచి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ ఐతే క్షయ మందులు ఉచితంగా 6 నెలలు ప్రా.ఆ.కే. పెన్పహాడ్ లో ఇస్తారు అని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూతరాజు. శ్రీనివాసులు ఎంపిఎచ్ఈఒ, లింగాల. రాజు ఎల్టి, ఎం. ఫ్రిన్సీ ఎస్ ఎస్టీఎస్,ఎంపిఎచ్ఎ(ఎఫ్) సి హెచ్. ధనమ్మ, ఎ%శీ%పిఎచ్ఏ లు మిరియాల. రమేష్, పెండెం. మధు, 102పైలట్ బి.నరేష్,ఆశా కార్యకర్తలు ఏ. సైదమ్మ, జి ఉపేంద్ర, టి.గోవర్ధన, ఈ. సైదమ్మ మరియు గ్రామప్రజల పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 13:**పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత సంవత్సరం పాఠశాలలో ఏడో తరగతి చదివిన విద్యార్థులు మొదటి, రెండో స్థానం సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన ఇట్టమౌని నరేందర్ 15వేలఅందించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి ప్రభాకర్ హాజరై దాతతో కలిసి విద్యార్థులకు సైకిలను అందించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ పై చదువుల కోసం విద్యార్థులు పోచంపల్లి వెళ్లాలంటే సుమారు రెండు కిలోమీటర్ల దూరం అవుతున్న నేపథ్యంలో వారికోసం గతంలో ప్రకటించి ఇచ్చిన మాట ప్రకారం మొదటి రెండు స్థానాలు సాధించిన విద్యార్థులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు . విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు ప్రధాన ఉపాధ్యాయుడు పంతుల మధు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కొండమడుగు ఎల్ల స్వామి,నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి, చెన్నకేశవ స్వామి దేవాలయం మాజీ చైర్మన్ సన్న నరసింహ, బండారు శేఖర్ రెడ్డి, ఎట్ట మోని మహేష్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**కల్వకుర్తి,జూన్ 13, నవభూమి న్యూస్:-** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన అల్లం హరీష్ అనే రైతుఅనారోగ్యంతో ఉండడంతోగ్రామయువజన కాంగ్రెస్ నాయకుడుఫక్రుద్దీన్ ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో అల్లంహరీష్ కు ముఖ్యమంత్రి సహాయనిధి విడుదల చేసి 60,000 వేల చెక్కును అందజేశారు. యువజన కాంగ్రెస్ నాయకుడు ఫక్రుద్దీన్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు కాళోజి వాకర్స్ అసోసియేషన్ తరఫున శ్రద్ధాంజలి

**మహబూబాబాద్ టౌన్ జూన్ 13, నవభూమి ప్రతినిధి:** అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన దురదృష్టకర విమాన ప్రమాదంలో మృతి చెందినవారికి మహబూబాబాద్ కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించబడింది. సంఘీభావంగా సభ్యులు మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల మౌనాన్ని పాటించారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు నామిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రమాదం గుండెను కలిచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు న్యాయం జరగాలని, కేంద్ర ప్రభుత్వం, ఎయిర్ ఇండియా సంస్థ బాధ్యతగా వ్యవహరించి తగిన సాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మానవ ప్రాణాలకు ప్రాధాన్యతనిస్తూ విమానయాన సంస్థలు భద్రతపరంగా మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, ముఖ్య సలహాదారులు మైసా శ్రీనివాస్, పెద్ది వెంకన్న, హట్యా నాయక్, పొక్కుల సదానందం, బుర్ల ప్రభాకర్, మేడ వెంకట్, జిలకర శ్రీహరి, ఓలం విద్యాసాగర్, కొడం శ్రీనివాస్, నరసింహారావు, జరుపుల వీరన్న, హేమంత్ రెడ్డి, బద్రు, శ్రీనివాస్ రెడ్డి, సంద వెంకన్న, పొక్కుల పరమాత్మ చారి, నేతుల వెంకన్న, దేవ్ సింగ్, వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమం ద్వారా సంఘం సభ్యులు తమ మానవతా బాధ్యతను చాటుతూ, మృతుల కుటుంబాల పట్ల సానుభూతిని వ్యక్తం చేశారు.




### రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన

# ఇంటిగ్రేటెడ్ స్కూలును పాలకుర్తిలోనే నిర్మించాలి

**పాలకుర్తి నవభూమి జూన్ 13 :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణంలో భాగంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రెడ్డి ల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేశారు. ఈ స్కూలుకి 20 నుంచి 25 ఎకరాల భూమి అవసరం.పాలకుర్తి మండల కేంద్రంలో భూమిలేదనే సాకుతో కొడకండ్ల మండలం కేంద్రానికి తరలిస్తున్నారు.ఈ స్కూల్ ని తరలిస్తున్న దృష్ట్యా పాలకుర్తి మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రజలమంతా రాజకీయాలకు, పార్టీ లకు, కుల,మతాలకు అతీతంగా పాలకుర్తి మండలాన్ని అభివృద్ధి కోరుకుంటూ శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ.. పాలకుర్తికి మండల కేంద్రానికి గత రెండు దశాబ్దాలుగా విద్యారంగ సంస్థల ఏర్పాటులో అన్యాయం జరిగిందని అన్నారు. పాలకుర్తికి కేటాయించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను పాలకుర్తిలోనే నిర్మించాలని భూమి లేదనే సాకుతో కొందరు వ్యక్తులు కొడకండ్ల మండలం గ్రామీణ ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేస్తున్నారని,ఈ ప్రయత్నాల్ని మానుకోవాలని అన్నారు. పాలకుర్తిలో ప్రభుత్వ విద్యా సంస్థలు లేక వెనుకబడిందని విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. పాలకర్తిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేదు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదు, పాలకుర్తి లో ప్రభుత్వ భూములు, భవనాలు లేవనే సాకుతో పాలకుర్తి కి మంజూరైన ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాల గూడూరు గ్రామానికి తరలించారని అన్నారు.అదేవిధంగా బి.సి గురుకుల పాఠశాల మొండ్రాయికి తరలించారని, మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర డిగ్రీ



కళాశాలను కొన్ని రోజులు పాలకుర్తి ఉన్నత పాఠశాల లో నడిపించి వసతుల లేమి అని సాకుతో తొర్రూరు మండలం నాంచారి మడూరు కు తరలించరని అన్నారు.ఇలా ప్రభుత్వరంగ విద్యాసంస్థలు అన్నీ ఒక్కోకటిగా తరలిస్తున్నారన్నారు .మన పాలకుర్తి పట్టణం, మండలం ఉమ్మడి జిల్లాలోనే పూర్తి స్థాయిలో అన్ని సదుపాయాలు, రోడ్లు, రవాణా సౌకర్యాలతో అభివృద్ధిలో ఉందని కావునా పాలకుర్తి నియోజకవర్గని కి మంజూరైన ఈ స్కూల్ ని పాలకుర్తిలోనే నిర్మించాలనే నినాదంతో విద్యార్థులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘల నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వర్తక వాణిజ్య వ్యాపార వర్గాలు, కార్మికులు ఐక్యంతో సమిష్టిగా ఏర్పడి ఇట్టి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని మన మండల కేంద్రంలోనే ఏర్పాటు చేసే విధంగా కలిసికట్టుగా పోరాడి సాధించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆవిరినేని సోమేశ్వరరావు,గుమ్మడి రాజుల సాంబయ్య,గూడూరు లెనిన్, ముచ్చింతల ప్రసాదరావు, సింగారపు దీపక్, చెరుపెల్లి అశోక్,ఎడవల్లి సోము, దుంపల సంపత్, కందుకూరి రాజేంద్ర చారి,గజ్జి సంతోష్ కుమార్, జంపాల రాజు, శీల లింగయ్య, వన్నాల ధనుంజయ,అనపర్తి యాకూబ్,పబ్బా సంతోష్, నంద్యాల ఉమాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ కర్మన్ ఘాట్ పునః ప్రారంభంతో చిన్నారుల కేరింతల సందడి







**నవభూమి:**వేసవి సెలవులు పూర్తి చేసుకుని పాఠశాలకు తిరిగి వచ్చినటువంటి చిన్నారులు. తమ స్నేహితులని పాఠశాలను టీచర్లను చూస్తూ ఆటపాటల్లో మునిగే తేలి ఆనందంతో కేరింతలు కొడుతున్నారు. రెండు నెలలు సెలవులను పూర్తి చేసుకొని తిరిగి పాఠశాలకు వచ్చిన చిన్నారులను చూడగానే టీచర్లకు చాలా సంతోషంగా అనిపించింది చిన్నపిల్లలు సాక్షాత్తు భగవంతుడితో సమానంగా భావిస్తారు అటువంటి పిల్లలకు తల్లి తర్వాత ఆప్యాయతగా దగ్గరగా తీసుకొని కథలు చెబుతూ పాటలు పాడిస్తూ ఆడిస్తూ విద్యను బోధించేది టీచర్లే అందువలన పిల్లలకు మాకు చాలా దగ్గర అనుబంధం ఉందని రెండు నెలల తర్వాత పిల్లలు చూస్తే చాలా ఆనందమేస్తుంది అని టీచర్లు తెలిపారు. పాఠశాలలోకి ప్రవేశించగానే చిన్నారులు పుస్తకాలు పక్కన పెట్టి ఆటపాటలు ఆడుకున్నారో అమ్మమ్మ తాతయ్య చెప్పిన కథలు చెప్పుకుంటూ కేరింతలు కొడుతున్నారు. చిన్న వయసులో పిల్లల్ని ఆడిస్తూ పాడిస్తూ వారి మనసులకు దగ్గర అయినప్పుడు వారికి విద్యను బోధించడం చాలా సులభతరం అవుతుందని అందుకు ప్లే స్కూల్ సిస్టం అనేది చాలా బాగా పనిచేస్తుందని పాఠశాల ప్రిన్సిపాల్ దివ్య తెలిపారు. టీచర్లు తమ పిల్లల కోసం రంగురంగుల బెలూన్లు తయారు చసి చిన్నారులకు స్వాగతం పలికారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ



**ఇబ్రహీంపట్నం, జూన్ 3 (నవభూమి ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. తాను నూతనంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా నగరంలోని ఆయన నివాసంలో శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ మాట్లాడుతూ తనను పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తానని అన్నారు. తన పదవికి సహకరించినందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించినట్లు ఆయన వివరించారు. మంత్రిని కలిసిన వారిలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ముచర్ల వెంకటేష్, యాదవ్, చిత్తపుర్ మాజీ సర్పంచ్ జిలమోని సత్తయ్య ముదిరాజ్, తదితరులు ఉన్నారు.

## విమాన ప్రమాద మృతులకు బీజేపీ నేతల నివాళి



**ఇబ్రహీంపట్నం, జూన్ 13 (నవభూమి ప్రతినిధి):**అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతి చెందిన పోటీలకు భారతీయ జనతా పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగ్లూర్ చౌరస్తా సాగర్ రహదారిపై బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానితో పాటు ఇతర మృతులకు నివాళులు అర్పించారు. విమాన ప్రమాదం బాధాకరమని నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పొట్టి రాములు, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు పండాల లక్ష్మీపతి గౌడ్, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ ఉడుతల అశోక్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షులు కొత్త వెంకటేష్, నాయకులు కొత్త కృష్ణ, మడుపోజు నరేందర్ చారి, గుత్తా శేఖర్ రెడ్డి, ముద్దం భరత్, వెంకటరెడ్డి, వాలకొండ రవిచంద్ర, కొత్త కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి

### తహసీల్దార్‌కు సీపీఎం నేతలు, రైతుల వినతి



**ఇబ్రహీంపట్నం, జూన్ 13 (నవభూమి ప్రతినిధి):**యాచారం మండల పరిధిలో పెండింగ్ లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం యాచారం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నాయకులు, రైతులు శుక్రవారం తహసీల్దార్ అయ్యప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ యాచారం రెవెన్యూ పరిధిలో నెలకొన్న భూదాన్, గైరాన్, పోరంబోకు అసైన్మెంట్ భూముల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కబ్జాలో ఉన్న అసైన్మెంట్ భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని, పేదలకు ఇండ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాలో ఉన్న రైతుల భూములకు విముక్తి కల్పించాలని, విరాసత్, కోనుగోలు సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి తెలుగమల్ల యాదగిరి, రైతులు దేవరకొండ జంగయ్య, బెల్లి అబ్బయ్య, మస్కు వెంకటయ్య, బెల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ధ్రువపత్రాలు అందజేత



**చేగుంట జూన్ 13 నవభూమి :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గంలోని చేగుంట మండలం చేగుంట గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల శాంక్షన్ మంజూరు పత్రాలను లిదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డిలి ఆదేశాల మేరకు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడ్ల నవీన్ కుమార్ పంపిణీ చేశారు... లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ 10 సంవత్సరాల తరువాత ఇళ్లను సాంక్షన్ ఇచ్చినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యులు కొండ సురేఖ కి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నగేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్టాలిన్ నర్సింలు, కురుమ లక్ష్మి, మున్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిత పరంజ్యోతి సంద్రుగు శ్రీకాంత్, పుర్ర ఆగం, %బా% సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## యూత్ ఫర్ సేవా సహకారంతో మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కి ఎంపికైన విద్యార్థులు






**కల్వకుర్తి,జూన్ 13,నవభూమిన్యూస్:-**కల్వకుర్తి ప్రాంతం నుండి 6 మంది విద్యార్థులు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ జాతీయ ప్రాతిభ నిధి పరీక్షలో కల్వకుర్తి ప్రాంతానికి చెందిన 6 మంది విద్యార్థులు విజయవంతంగా ఎంపికయ్యారు. ఈ పరీక్ష భారత ప్రభుత్వం నిర్వహించే ప్రెస్టీజియస్ జాతీయ స్థాయి పరీక్షగా ప్రసిద్ధి చెందింది. గ్రామీణ విద్యను అభివృద్ధి చేయడమే ఈ పరీక్ష ప్రధాన ఉద్దేశ్యంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది.ఈ పరీక్షలో ఎంపికైన ప్రతి విద్యార్థికి నాలుగు సంవత్సరాల పాటు మొత్తంగా రూ “48,000 స్కాలర్‌షిప్ మంజూరు చేయబడుతుంది.గత 7 సంవత్సరాలుగా యూత్ ఫర్ సేవా కల్వకుర్తి శాఖ, విద్యార్థుల శ్రేయస్సు కోసం పాఠ్యసామగ్రి మరియు మార్గదర్శకంతో సహాయం అందిస్తోంది.ఈ సంవత్సరం కల్వకుర్తి ప్రాంతం నుండి ఎంపికైన విద్యార్థులజెడ్‌పిహెచ్‌ఎస్ బాలికల పాఠశాల కల్వకుర్తి నుండ 1. యాస్మిన్ బేగం,2.వడల నిఖిత,3.సంగిశెట్టి ప్రశాంతి,4. బండి పూజ,5.కొమ్ము యమిని, తాండ్ర పాఠశాల నుండి 1.టి. జగదీశ్వర్ ఎంపికయ్యారు.ఈ గొప్ప విజయానికి కారణమైన విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మరియు వాలంటీర్లకు యూత్ ఫర్ సేవ కల్వకుర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కల్వకుర్తి ప్రభుత్వ కళాశాలలో ప్రమాదభరిత చదువులు

### ప్రమాదకరంగా ప్రభుత్వ కళాశాల తరగతి గదులు

### ఇకనైనా అధికార యంత్రాంగం కళ్ళుతెరిచేనా!



**కల్వకుర్తి జూన్ 13 ప్రతినిధి:-నవభూమి**కల్వకుర్తి మున్సిపల్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ఉన్న తరగతి గదులు ప్రమాదకరంగా ఉన్నాయి. వాడుకలో లేని ఆ తరగతి గదులు అధ్వానంగా తయార య్యాయి. దీంతో విద్యార్థులకు,అధ్యాపకులకు ఉపయోగంలో లేక శిథిలావస్థకు చేరుకున్నాయి.ఈ తరగతి గదులను మాజీ ఎమ్మెల్యే కీ.శే.ఎడ్మ కిష్టారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో నిర్మించారు.ఆ తర్వాత తరగతి గదులలో చాలా మంది విద్యార్థులు చదువుకున్నారు.కొన్ని సంవత్సరాల పాటు అక్కడే చదువు సాగించిన వారు చాలా మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. ఇప్పుడు ఆ గదుల పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఎప్పుడు కూలిపోతాయో తెలియని స్థితిలో ఉండటంతో ఖాళీగా వదిలేశారు.తరగతి గదులు కూలిపోతే సుభాష్ నగర్ కాలనీ,ఇందిరా నగర్ కాలనీ లకు రోడ్ల ప్రక్కనే ఉండటంతో,ఆ రోడ్ల పై నుంచి వెళ్లే వాహనదారులకు, ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో వాటిని పూర్తిగా తొలగించి,ప్రహరీ గోడ నిర్మాణం లేదా కమర్షియల్ షాప్ లను నిర్మించాలని కోరుతున్నారు.

## వైఆర్ఎం జూనియర్,డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా అయిల్ సదానందం గౌడు నియామకం



**కల్వకుర్తి,జూన్ 13,నవభూమిన్యూస్:-**కల్వకుర్తి ప్రాంతంలో 25 ఏండ్లుగా విద్యారంగంలో సుధీర్ఘ అనుభవంతో ఎంతో మందిని లెక్చరర్స్ , టీచర్స్ అడ్వకేట్స్ జర్నలిస్టులు,పోలీస్,ఆర్మీ ఆఫీసర్స్,ఉత్తమ పౌరులు గా ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దినటువంటి సదానందం గౌడు సార్ ప్రిన్సిపాల్ గా ప్రమోషన్ పొందారు.ఈసందర్భంగాకరస్పాండెంట్ రాజేందర్, లెక్చరర్స్రు భు,యాదయ్య,నవీన్,బాలు,ఆర్కే,శ్రీను యాదయ్య,ప్రిన్సిపాల్ నిశాలువాతో సన్మానించారు.నమ్మకంతో కూడిన నాణ్యమైన విద్యతో,ఐఐటి,నీట్, గ్రూప్స్,ఐబీపీఎస్ విద్యను కల్వకుర్తి విద్యార్థులకు అందించే లక్ష్యంగా కృషి చేస్తానని ప్రిన్సిపాల్ సదానందం గౌడు పేర్కొన్నారు.

## నేడు విద్యుత్‌లో అంతరాయం

**రామకృష్ణాపూర్-నవభూమి :**నేడు విద్యుత్ సరఫరాలో ఉదయం 10గంటల నుండి 12గంట వరకు క్యాతనపల్లి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా క్యాతనపల్లి, గద్దరాగడి, అమరవాది, రామకృష్ణాపూర్, ఏ జోన్, బి జోన్ ఏరియాలలో విద్యుత్ అంతరాయం ఉండునని పట్టణ ఎఈ జయకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేసారు.పట్టణ విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## ప్రాజెక్టులకు కొనసాగుతున్న వరద

**అయిజ–నవభూమి:** : కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వానలకు జూరాల ప్రాజెక్టుకు వరద కొనసాగుతున్నది. గురువారం జూరాలకు ఇన్‌ఫ్లో 14,500 క్యూసెక్కులు నమోదు కాగా నెట్టెంపాడ్ ఎత్తిపోతల పథకం 1,500, కోయిల్‌సాగర్ లిఫ్టుకు 315, విద్యుత్ ఉత్పత్తికి 7,469 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. అవుట్ ఫ్లో 9,352 క్యూసెక్కులు నమోదైంది.ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 318.516 అడుగులు కాగా, ప్రస్తుతం 318.070 ఉన్నది. పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 8.750 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. కర్ణాటకలో కురుస్తున్న మోస్తరు వానలకు తుంగభద్ర డ్యాంకు వరద కొనసాగుతోంది. టీబీ డ్యాంకు ఇన్‌ఫ్లో 6,180 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 96 క్యూసెక్కులు నమోదైంది.గరిష్ఠనీటి మట్టం1633 అడుగులకు గానూ ప్రస్తుతం 1602.47 అడుగుల నీటిమట్టం ఉండగా, 105.788 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి గానూ ప్రస్తుతం 24.886 టీఎంసీల నీటి నిల్వ ఉంది. అలాగే కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు వరద చేరుతోంది. ఇన్‌ఫ్లో 4,329 క్యూసెక్కులు ఉండగా, దిగువన ఉన్న సుంకేసుల బారాజ్‌కు 3,879 క్యూసెక్కులు చేరుతుండగా, ఆర్డీఎస్ ప్రధాన కాల్వకు 450 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఆర్డీఎస్ ఆనకట్టలో ప్రస్తుతం 8.6 అడుగుల మేర నీటి మట్టం ఉంది.



## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ల అప్పగింత

### బాధితులకు మొబైల్ ఫోన్లు అప్పగించిన కాటారం పోలీసులు



**కాటారం,జూన్ 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీసు స్టేషన్ పరిధిలో గల గారెపల్లి గ్రామానికి చెందిన సామ బాలచందర్,కాటారం గ్రామానికి చెందిన తిరుపతి సిందూజ, పోతుల్వాయి గ్రామానికి చెందిన చల్ల రవీందర్ ల మొబైల్ ఫోన్లు గత కొద్ది రోజుల క్రితం పోవడంతో వీరంతా కాటారం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.పిర్యాదు దారులు ఇచ్చిన మొబైల్ వివరాల ఆధారంగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కాటారం పోలీస్ లు అనధి కాలం లోనే వెతికి పట్టుకొని శుక్రవారం రోజున పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో బాధితులకు మొబైల్ ఫోన్లు అప్పగించారు. త్వరితగతిన మొబైల్ లు పట్టుకుని బాధితులకు సేవలు అందించడంలో కాటారం పోలీస్ లు చురుకైన పాత్ర పోషించడంతో మండల ప్రజలు, వ్యాపారస్తులు,బాధితులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. సిఎచ్.మధుసూదన్

### కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు



**కాటారం,జూన్ 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. మధుసూదన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆసుపత్రి లోని ల్యాబును,ల్యాబ్ లో ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి,రక్త పరీక్షలు నిర్వహిస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించి,సిబ్బందికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సంబంధించి,సిబ్బంది అందించే సేవలను నేరుగా రోగులను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో కలియ తిరుగుతూ తనిఖీలు నిర్వహించారు.ఫార్మసీ లో మందుల కొరత గురించి,మందుల సరఫరా గురించి,ఆసుపత్రికి వచ్చే ఇన్ పేషెంట్ లకు అంద జేస్తున్న మందుల వివరాలను ఆసుపత్రి సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.సిఎచ్ మధుసూదన్,ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. సందీప్,కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. మౌనిక,ల్యాబ్ టెక్నిషన్ సాగర్,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కాటారం తహసీల్దార్ నాగరాజు




**కాటారం,జూన్ 13 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భూ చట్టం 2025 ద్వారా భూ సమస్యల పై సత్వర పరిష్కారం చేసుకోవచ్చు అని కాటారం తహశీల్దార్ నాగరాజు అన్నారు.శుక్రవారం రోజున కాటారం మండలం లోని కొత్తపల్లి,మల్లారం గ్రామాల్లో రెవిన్యూ సిబ్బంది తో కలిసి భూ సమస్యల పై రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసారు.కాటారం తహసీల్దార్ నాగరాజు గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులను సందర్శించి అధికారులకు పలు సూచనలు సలహాలు సూచించారు. సంభందిత రిజిస్టర్ లను పరిశీలించి,దరఖాస్తుల స్వీకరణ,వర్గీకరణ,నమోదు ప్రక్రియను ఆఫ్ లైన్,ఆన్లైన్ విధానాలలో సజావుగా నిర్వహించాలని అధికారులను సూచించారు. అలాగే ప్రతి రోజూ నిర్వహిస్తున్న నివేదికను సమయానికి సమర్పించాలని సూచించారు. శుక్రవారం నిర్వహించిన రెండు గ్రామాల రెవిన్యూ సదస్సులలో భూ సమస్యల పై కొత్తపల్లి గ్రామంలో 139 దరఖాస్తులు,మల్లారం గ్రామంలో 230 దరఖాస్తులు మొత్తం 360 దరఖాస్తులు ఈ రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించినట్లు కాటారం మండల రెవిన్యూ అధికారి నాగరాజు తెలియజేశాడు.స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు ప్రజలకు తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో కాటారం తహసీల్దార్ నాగరాజు,రెవిన్యూ సిబ్బంది,గ్రామ ప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టం



**మహాముత్తారం జూన్13 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం భూ సమస్యలను పరిష్కరిస్తుందని మండల తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజు మండల కేంద్రంలోని రైతు వేదికలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యల గుర్చి ప్రభుత్వానికి విన్నవించడానికి పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. భూ సమస్యలపై తహసిల్దార్ శ్రీనివాస్ మరియు కార్యాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన కలిగించారు. వారు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించి తిరిగి వారికి దరఖాస్తు చేసుకున్నట్లుగా రసీదును అధికారులు అందజేశారు.

# బోనస్ బకాయి.. రూ.53.27 కోట్లు



**ఖమ్మం– నవభూమి:** ఖమ్మం జిల్లాలో సన్నరకం వడ్లు అమ్మిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.53.27 కోట్ల బోనస్ డబ్బులను చెల్లించాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం చెల్లించే మద్దతు ధర కాకుండా అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి మాటలు నమ్మి రైతులు నిలువునా మోసపోయారు. యాసంగి ముగిసి వానకాలం సీజన్ ప్రారంభమైనా చేతికి బోనస్ నగదు అందలేదు. బోనస్‌కు ఆశపడి రైతులు సన్నరకం ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించారు. అధికంగా తరుగుపోతున్నా బోనస్ వస్తుందన్న వారి ఆశలు అడియాశలయ్యాయి. ధాన్యం అమ్మిన రెండ్రోజుల్లోనే బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామని సీఎం మాయమాటలు చెప్పారని, మూడు నెలలుగా బోనస్ డబ్బులు రూపాయి కూడా పడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఖమ్మం జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడో పూర్తయ్యాయి. జిల్లావ్యాప్తంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో 351 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ వాటిలో 293 కేంద్రాల్లోనే విక్రయాలు చేశారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో 131, పీఏసీఎస్ సొసైటీల ఆధ్వర్యంలో 134, మెప్మా ఆధ్వర్యంలో 2, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 26 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిద్వారా ఈ యాసంగి సీజన్‌లో 15,085 మంది రైతుల నుంచి 10,65,285.60 క్వింటాళ్ల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. దీనికి సంబంధించి రూ.53.27 కోట్ల బోనస్ డబ్బులను రైతులకు చెల్లించాల్సి ఉంది. కానీ.. ఇప్పటివరకు రూపాయి కూడా చెల్లించలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సన్న ధాన్యానికి క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించిన కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే గత సీజన్ నుంచే బోనస్ ఇవ్వడం ప్రారంభించింది. దీంతో రైతులు అనుకోని అదృష్టం తమ తలుపు తట్టిందని, వేలల్లో బోనస్ డబ్బులు వస్తాయని రైతులు ఎంతో ఆశపడ్డారు. దీంతో గత యాసంగి సీజన్‌లో దొడ్డురకం వరి సాగు విస్తీర్ణం బాగా తగ్గించి ఎకువ విస్తీర్ణంలో సన్నరకం సాగు చేశారు. వీరి ఆలోచనలకు తగ్గట్టుగానే గణనీయంగా దిగుబడి పెరిగింది. రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో సన్నరకం వడ్ల సాగు పెరుగుతుందని ప్రభుత్వం కూడా ముందుగానే ఊహించింది.బోనస్ డబ్బులకు బ్రేక్.. ధాన్యం డబ్బులను రైతుల ఖాతాల్లో జమచేసిన ప్రభుత్వం బోనస్ చెల్లించడంలో మాత్రం తీవ్ర జాప్యం చేస్తున్నది. బోనస్ డబ్బులు ఎప్పుడెప్పుడు తమ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయా? అని ఎదురుచూస్తున్నారు. రేపోమాపో ఎప్పుడైనా బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులు వచ్చిపడొచ్చని అధికారులు మూడు నెలలుగా చెబుతున్నప్పటికీ ఇంకా జమకాకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.5 శాతం తరుగుతో నష్టపోయిన రైతులుబోనస్ డబ్బుల కోసం ఆశపడిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. బయట మార్కెట్‌లో సన్న ధాన్యానికి డిమాండ్ ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించారు. క్వింటా ధాన్యానికి రూ.500 అదనంగా బోనస్ వస్తుందనే ఆశతో ధాన్యాన్ని విక్రయించగా ఇంతవరకు ప్రభుత్వం బోనస్ డబ్బులు ఇవ్వలేదు. మార్చి నుంచి మే నెలాఖరు వరకు కొనుగోలు కేంద్రాలను నిర్వహించారు. మిల్లర్లు క్వింటా ధాన్యానికి 5 శాతం తరుగు తీయడం వల్ల రైతులు నష్టపోయారు.ఎవరూ పట్టించుకోవట్లేదు..కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ తప్పకుండా నెరవేరుస్తారని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నాం. కానీ.. బోనస్ డబ్బులు ఇప్పటి వరకు పడలేదు. ఇస్తారో ఇవ్వరో అనేది కూడా క్లారిటీ లేదు. వడ్లు అమ్మేందుకు ఎన్ని కష్టాలు పడ్డామో అందరికీ తెలుసు. ఎవరు కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు. డాల్వ పంట వంద క్వింటాళ్ల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో బోనస్ వస్తుందని పోశాం. చాలా మంది రైతులు బోనస్ ఇస్తారనే నమ్మకం లేదని చెబుతున్నా వేస్తారనే నమ్మకంతో కొనుగోలు కేంద్రానికి తరలించాం. ఇంత వరకు అతీగతీ లేదు.బోనస్ కోసం కష్టాలు పడుతున్నాం..ధాన్యం కాటాలు వేసి సుమారు 50 రోజులకు పైగా అవుతున్నా బోనస్ పడలేదు. బోనస్ కోసం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబోసి తేమశాతం వచ్చేంత వరకు మధ్యలో వర్షాలు వచ్చినప్పుడు కూడా ఎన్నో కష్టాలు భరించాం. తీరా తేమ శాతం వచ్చిన తర్వాత లారీలు అందుబాటులో లేవు. బిల్లులు పడలేదంటూ మళ్లీ ఇబ్బందులు పెట్టారు. అయినా బోనస్ పడతది.. కాస్త తోడుగా ఉంటదని అనుకొని 260 క్వింటాళ్ల ధాన్యం పెనుబల్లి ఐకేపీ కేంద్రంలో విక్రయించాం. అప్పటి నుంచి ఇప్పటి వరకు బోనస్ కోసం ఎదురుచూస్తూనే ఉన్నాం.

# 2024-25లో నిరాశపరిచిన ఫలితాలు



**నిజామాబాద్– నవభూమి:** జిల్లాలో నేటి నుంచి బడిగంట మోగనున్నది. మొన్నటి వరకు వేసవి సెలవులను ఎంజాయ్ చేసిన విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. ఇక పుస్తకాలతో కుస్తీ పట్టనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువులు అటకెక్కుతున్నాయి. తూతూ మంత్రంగా నడుస్తున్న విద్యాభ్యాసంతో విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతోంది.దీంతోపాటు వారి బంగారు భవిష్యత్తు చీకటిమయమవుతున్నది. రూ.లక్షలు పెట్టి ప్రైవేటులో చదివించిన తల్లిదండ్రులకు నిరాశే ఎదురవుతున్నది. ప్రభుత్వ బడుల్లో చేర్పించిన వారికి సైతం అసంతృప్తి తప్పడం లేదు. ముక్కు పిండి ఫీజులు వసూలు చేసే ప్రైవేటు స్కూల్ యాజమాన్యాల పట్టింపులేని తనం, ప్రభుత్వ బడులపై కలెక్టర్లు, డీఈవో, ఎంఈవోల పర్యవేక్షణ లేకపోవడంతో పరిస్థితి దారుణంగా మారింది.2024–25 విద్యా సంవత్సరంలో వెలువడిన పదో తరగతి పరీక్షా ఫలితాలు ఈ మేరకు ప్రస్ఫుటం చేస్తున్నాయి. పది ఫలితాల్లో 2022–23లో 7వ స్థానంలో కామారెడ్డి జిల్లా నిలిచింది. ఈ సారి 20వ స్థానంలో నిలిచి పరువు పోగొట్టుకున్నది. నిజామాబాద్ జిల్లా కేవలం 16వ స్థానంతో సరి పెట్టుకున్నది. 2025–26 విద్యా సంవత్సరంలోనైనా శ్రద్ధతో విద్యాశాఖ పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ఇందుకోసం ఉభయ జిల్లాల కలెక్టర్లు శ్రద్ధ పెట్టాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. డీఈవోల పట్టింపులేని తనంతో ఈ దారుణమైన దుస్థితి ఎదురైందని ప్రజలు ఆరోపిస్తున్నారు.పాఠశాలల నిర్వహణపై పర్యవేక్షణ కరువునిజామాబాద్ జిల్లాలో 1,074 సర్కారు స్కూళ్లు ఉన్నాయి. వీటిలో లక్షా 4వేల మంది విద్యను అభ్యసిస్తున్నారు. ప్రైమరీ తరగతుల్లో 39, 803 మంది, హైస్కూల్‌లో 64,197 మంది ఉన్నారు. కామారెడ్డి జిల్లాలో 1,014 ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపుగా 98,256 మంది చదువుకుంటున్నారు. ప్రైమరీ తరగతుల్లో 61,805 మంది, హైస్కూల్‌లో 36,451 మంది ఉన్నారు. పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యావ్యవస్థలో ప్రస్తుత పరిస్థితిపై కలెక్టర్లు, డీఈవోలు శ్రద్ధ వహించడం అత్యవసరం. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యాబోధనలో నాణ్యత కొరవడింది.ఈ సమస్యకు కారణాలు అనేకం ఉన్నాయి. టీచర్ల నిర్లక్ష్యం, సమయ పాలన లేకపోవడం, అధికారుల నిర్లిప్తత, వనరుల కొరత జోడవుతున్నాయి. కొంతమంది టీచర్లు విధుల పట్ల నిబద్ధత చూపడం లేదు. సమయానికి పాఠశాలకు రాకపోవడం, బోధనలో ఆసక్తి చూపకపోవడం వంటి సమస్య లు సర్వ సాధారణంగా కనిపిస్తున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు సమయానికి హాజరుకాకపోవడం, తరగతులు ఆలస్యంగా ప్రారంభంకావడం విద్యా ప్రమాణాలను దిగజార్చుతున్నాయి. కలెక్టర్లు, డీఈవోలు పాఠశాలల పనితీరును పర్యవేక్షించడంలో విఫలమవుతున్నారు. మంచి పనితీరు చూపిన వారిని ప్రోత్సహించడం, నిర్లక్ష్యం చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం. పాఠశాలల్లో బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను తప్పనిసరి చేయాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఉపాధ్యాయులకు ఈసారి పెద్ద ఎత్తున శిక్షణా కార్యక్రమాలను సర్కారు నిర్వహించింది. ఈ నైపుణ్యత పేద విద్యార్థులకు ఏ మేరకు ఉపయోగపడుతుంది అన్నది వేచి చూడాల్సి ఉంది.పాఠశాలకు దుమ్మా కొట్టి రాజకీయాలుకొంత మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్లకుండా రాజకీయాలు చేస్తూ టైం పాస్ చేస్తున్నారు. వారానికోసారి స్కూల్ మొఖం చూసి సంతకాలు మూకుమ్మడిగా పెట్టేసి జీతాలు లేపేస్తున్నారు. పిల్లలకు పాఠాలు బోధించకుండా సంఘం పేరుతో రాజకీయాలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న టీచర్లపై నిఘా పెట్టాల్సిన యంత్రాంగం మిన్నకుండిపోవడం గమనార్హం. విద్యా శాఖ గురించి కలెక్టర్లు పట్టించుకోకపోవడంతో ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. మిగితా జిల్లాల్లో విద్యా శాఖపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్కువగా ఉండడం మూలంగానే ఫలితాలు మెరుగ్గా వచ్చాయి.మండల స్థాయి యూనియన్ లీడర్లతో మొదలు పెడితే జిల్లా, రాష్ట్ర స్థాయి పదవుల పేరిట దుమ్మాలు కొట్టి రియల్ ఎస్టేట్, వడ్డీ, చిట్టీ, ఎల్ఐసీ, ఆరోగ్య బీమా, ఇతరత్రా వ్యాపారాలు చేసుకుంటున్న టీచర్లు అనేకమంది ఉన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో సత్సంబంధాలు పెట్టుకోవడం, వారికి పూల బొకేలతో బుట్టలో వేసుకుని.. పేద, మధ్య తరగతి వర్గాలకు కొంత మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు తీరని అన్యాయం చేస్తున్నారు. ఏటా వీరిపై విమర్శలు వెల్లువెత్తుతున్నా పరిస్థితిలో మార్పు లేదు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాఠశాలలకు మహర్దశ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు సౌకర్యాలు కల్పించారు. మన ఊరు –మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలను మెరుగుపరిచారు. కోట్ల రూపాయలతో మరమ్మతులు చేపట్టారు. పౌష్టికాహారంతోపాటు నాణ్యమైన విద్యను అందించారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారు. వసతి గృహాల్లో సన్న బియ్యంతో భోజనం, రుచికరమైన ఆహారం, ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల దుస్తులు అందించారు. పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు సరఫరా చేశారు.బడుల్లో సమస్యల తిష్టనేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో కొన్ని స్కూళ్లలో ఇప్పటివరకూ శుభ్రం చేయలేదు. మౌలిక వసతులపై ఆరా తీసిన దాఖలాలు లేవు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుకుండా ముందస్తు ఏర్పాటు చేయాల్సి ఉండగా, అలా చేపట్టిన దాఖలాలు కనిపించడంలేదు. కామారెడ్డి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీ కూలిపోయి శిథిలావస్థకు చేరింది. మరమ్మతులు చేపట్టకపోవడంతో అక్కడ ఆటోలను పార్కింగ్ చేసుకుంటున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డిలోని ప్రభుత్వ పాఠశాల లోపల నిర్మించిన వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. అది ప్రమాదకరంగా మారినా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.అన్ని ఏర్పాట్లు చేస్తున్నాంనెలన్నర నుంచి వేసవి సెలవులు ప్రకటించడంతో పాఠశాలలు మూతబడ్డాయి.గురువారం పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. జిల్లాలోని పాఠశాలల్లో శుభ్రత పనులు చేపట్టాం. విద్యార్థులు అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం.

# సంకల్పబలంతో ముందుకు సాగాలి

**మహబూబ్‌నగర్ –నవభూమి:** చేజారిన అవకాశం మళ్లీ తిరిగిరాదు.. మనలోని శక్తి సామర్థ్యాలను ఎంతటి గడ్డు పరిస్థితుల్లోనూ తక్కువగా అంచనా వేయకుం డా సాధించాలనే సంకల్పబలంతోనే ముం దుకు సాగాలని పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. పీయూలో జరుగుతున్న టీజీ పీఈ సెట్ ఎంపికలకు గురువారం ముఖ్యఅతిథులు గా ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్లు పు రుషోత్తం, శ్రీరామ్ వెంకటేశ్ హాజరయ్యా రు. ఈ సందర్భంగా వారు పరుగు పందెం పోటీలను గాల్లోకి కాల్పులు జరిపి ప్రారంభించారు.తెలంగాణలో వ్యాయామ ఉపాధ్యాయ విద్య ప్రవేశ పరీక్ష (టీజీ పీఈ–సెట్ 2025)లో భాగంగా పాలమూరు యూనివర్సిటీలో అభ్యర్థుల సామర్థ్యాల పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగానే అభ్యర్థులకు పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్‌జంప్, హైజంప్‌తో అభ్యర్థి అభీష్టం మేరకు వారు ఎంచుకున్న ఆటలు క్రికెట్, కబడ్డీ, ఫుట్‌బాల్, తదితర గేమ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స మావేశంలో పీయూ వైస్‌చాన్సలర్ మాట్లాడారు. మొదటి, రెండో రోజు చాలా చక్కగా పారదర్శకంగా ఎంపికలు జరిగాయన్నారు. ఈ సెట్ నిర్వహణ బాధ్యతను అప్పగించిన తెలంగాణ ఉన్నత విద్యామండలికి ధన్యవాదములు తెలిపారు.ఒక అభ్యర్థికి ఛాతిలో నొప్పి వచ్చినట్లు తెలపడంతో ప్రథమ చి కిత్స అనంతరం ఆయనను వెంటనే అంబులెన్స్‌లో మెరుగైన వైద్య సేవలకు జిల్లా జనరల్ దవాఖానకు తరలించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన పుట్ట మదూకర్





**కాటారం,జూన్ 13 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలంలో శుక్రవారం రోజున మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు.వివరాల్లోకి వెళితే కాటారం మండలంలోని మాజీ ఎంపీటీసీ బందం రాజమణి అనారోగ్యంతో బాధ పడుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కొన్నారు.అలాగే మండల మహిళ అధికార ప్రతినిధి బొల్లం రజిని అనారోగ్యంతో బాధ పడుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యంగా ఉండాలని మనో ధైర్యాన్ని ఇచ్చారు.మద్దులపల్లి గ్రామంలో గోమాస మౌనిక అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి, నియోజక వర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పంతకాని సదువలి,మండల ఉపాధ్యక్షులు గాలి సదువలి , నాయకులు వంగల రాజేంద్ర చారి,జక్కు శ్రావణ్, కొండపర్తి రవి,ఉప్పు సంతోష్,శ్రీ లక్ష్మి చౌదరి, నాగమణి,దుర్గా రాజ్,విక్రమ్,సమ్మయ్య, అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె బాట కార్యక్రమంలో పాల్గొన్నా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్:

## టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి







**పాలకుర్తి నవభూమి జూన్ 13 :**జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని హట్యా తండా గ్రామ పంచాయతీ పరిధిలో దాసుగెడం,లచ్చు నాయక్ తండా, ముస్కుల్లగూడెం గ్రామాల్లో పల్లెబాట కార్యక్రమాల్లోటీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి గ్రామాల్లో కలియ తిరుగుతూ శుక్రవారం ప్రజలతో ముఖ ముఖిగా సమావేశ మయ్యారు.ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి తండా, ప్రతి పల్లె అభివృద్ధిలో భాగం కావాలి. అదే మన కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.ఈ తండాల్లో పర్యటించాక ఇక్కడి ప్రజల ప్రేమకు ముగ్ధులను అయ్యాను తాగునీటి కొరత, విద్యుత్ లోపం, రహదారి సౌకర్యాల లేమి వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు నియోజకవర్గ ఎమ్మెల్యే తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాం.పల్లెబాట మా నాయకత్వం ఎంత సమగ్రంగా,ప్రజల జీవితాలకు అంకితంగా పని చేస్తుందో చూపించే వేదిక. మా ప్రభుత్వ పాలన ప్రజల మధ్య నుంచే మొదలవుతుంది.ప్రజా సమస్యలే మా కార్యాచరణకు దిశానిర్దేశం చేస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,కొడకండ్ల మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, జిల్లా మాజీ జెడ్పి కో ఆప్షన్ మెంబెర్ మహమ్మద్ మధార్,మాజీ ఎంపీపీ గద్దం యాక సోమయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, యువత, మహిళా సంఘాలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.గ్రామస్థులు తమ సమస్యలు నేరుగా వివరించగలిగినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మహాముత్తారం జూన్ 13 నవభూమి:** మహాముత్తారం మండలంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పర్యటిస్తూ పలు కుటుంబాలను పరామర్శించారు. నర్సింగ పూర్ గ్రామంలో కరెడ్ల సాంబయ్య మరణించగ వారి కుటుంబాన్ని కోనంపేట గ్రామంలో మడప సమ్మయ్య భార్య సారక్క మరణించగా వారి కుటుంబాన్ని మరియు మహాముత్తారం గ్రామంలో మాజీ సర్పంచ్ గావిడి సమ్మయ్య మరియు కట్ల పోచయ్య లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను, కొర్లకుంటలో పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
8 హైదరాబాద్ శనివారం 14,జూన్,2025

# రైతు కష్టం నీటిపాలు




**కొల్లాపూర్-నవభూమి :** కొల్లాపూర్‌లో బుధవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి మార్కెట్‌లో ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి. గురువారం ఉదయం 'నమస్తే తెలంగాణ' మార్కెట్ యార్డును సందర్శించగా తడిసిన ధాన్యం కుప్పలు చూపించి రైతులు బోరున విలపించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ధాన్యం విక్రయించేందుకు గత నెలలో కొల్లాపూర్ మార్కెట్ యార్డుకు తీసుకువచ్చామని, అయితే అ ప్పుడు ధాన్యంలో తేమశాతం ఎక్కువగా ఉందని కాంటా వే యలేదన్నారు.ధాన్యం తూర్పు పట్టడానికి అధికారులు తూ ర్పు మిషన్లు తెచ్చి తూర్పుపట్టడంతో మిషన్లలో వడ్లు నూకలు అవుతున్నాయని, ఆ నూకలు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయని రైతులు మండిపడుతున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. కొన్ని రోజులుగా మార్కెట్‌లో ఉండి ధాన్యాన్ని ఆరబెట్టినా అధికారులు కాంటా వేయకుండా నిర్లక్ష్యం వహించడంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కుప్పులు పోసుకున్న ధాన్యం మొత్తం తడిసి పో యిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత కేసీఆర్ ప్ర భుత్వంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూ డలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ క ష్టాలు మొదలయ్యాయని, గతంలో కల్లాల్లోనే ధా న్యం కొనుగోలు చేస్తే నేడు కల్లాల నుంచి మా ర్కెట్‌కు, మార్కెట్ నుంచి మిల్లులకు రైతులు వా హనాల్లో తీసుకుపోయినా ధాన్యం కొనే పరిస్థితి లేకుండా పోయిందని ఆరోపించారు. ఇప్పటికే వానకాలం సాగు పనులు ప్రారంభమైన నే పథ్యంలో అధికారులు స్పందించి ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లు వెంటనే చే పట్టడంతోపాటు తడిసిన ధాన్యాన్ని కొ నుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆర్యవైశ్య మండల నూతన కమిటీలను ఎన్నుకోవాలి

### జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి తణుకు శ్రీనివాస్



**కాటారం,జూన్ 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని 11 మండలాలలో మండల ఆర్యవైశ్య నూతన కమిటీలను ఎన్నుకోవాలి అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తణుకు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా లోని 11 మండలాలలో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు మండల సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీలను ఎన్నుకోవాలని పేర్కొన్నాడు. జూన్ నెల ఆఖరు వరకు నూతన కమిటీలను ఎన్నుకుని అధ్యక్ష,కార్యదర్శి, కోశాధికార్ల నియామకాలను జిల్లా కార్యవర్గానికి తెలుపాలని సూచించారు. మండలంలో సమావేశం అనంతరం ఎలక్షన్ తేదీ జిల్లా కార్యవర్గానికి తెలుపాలని,దానికి అనుగుణంగా ఎలక్షన్ ఆఫీసర్లను పంపడం జరుగుతుందని తెలిపాడు. మండలాల నూతన కమిటీల ఎన్నికలలో జిల్లా లోని అన్ని మండలాల ఆర్యవైశ్యులు సహక రించాలని కోరాడు. జిల్లా లోని అన్ని మండలాల్లో నూతన కమిటీలు నిర్వహించిన అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలియజేసారు.

## పేదింటి బిడ్డకు మేనమామైన మాజీ ఎమ్మెల్యే




**మహాముత్తారం జూన్13 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన జర్పుల ప్రమీల విజేందర్ దంపతుల కుమార్తెలు రాజేశ్వరీ, స్వర్ణలతల కర్ణవేదన కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆయన సతీమణి శైలజ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఆ ఇద్దరు చిన్నారులకు మేనమామలా పుట్ట మధూకర్%-%శైలజ దంపతులు ముందుండి కర్ణవేదన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఎక్కడైనా ఒక రాజకీయ నాయకుడు తన కార్యకర్త ఇంట్లో జరిగే వేడుకలకు వీఐపీల వచ్చి వెళ్తుంటారే కానీ ఆ కుటుంబంలో ఒక సభ్యుడిలా ఉండి ఆ ఇంటిలో ఒక స్థానాన్ని తీసుకుని ఆయన ముందుకు నడిపించాడు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎచ్‌యం చిదురాల శ్రీనివాస్‌ని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి

**పాలకుర్తి నవభూమి జూన్ 13 :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న ముఖ్యఅతిథిగా శుక్రవారం హాజరై ,పాఠశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించి, ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి బోజన్న మాట్లాడుతూ..పాఠశాల మొత్తాన్ని వివిధ రకాల బొమ్మలు,అభ్యసన అంశాలతో అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దారని, ప్రధానోపాధ్యాయులు తమ సొంత ఖర్చుతో పాఠశాలను ఈ విధంగా తీర్చిదిద్దడం అనేది అపూర్వ అమోఘమైన విషయంగా అని అన్నారు. అదేవిధంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్,గార్డెన్ పాఠశాల అంతట 200 కు పైగా మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం ఉట్టిపడే విధంగా ఉందని, పాఠశాల గోడలపై ఉన్న చిత్రాలను విద్యార్థులు నిశితంగా పరిశీలిస్తే పిల్లలు సమర్థవంతంగా నేర్చుకోగలరని,పాఠ్య పుస్తకాలలోని దాదాపు అన్ని అంశాలను గోడలపై చిత్రీకరించడం ఒక అద్భుతం అని కొనియాడారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి ప్రతి పేరెంట్స్ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసిందిగా తల్లిదండ్రులని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి,టెంపుల్ కాలనీ ప్రధానోపాధ్యాయులు ఇమ్మడి అశోక్ ప్రాథమిక పాఠశాల పాలకుర్తి టెంపుల్ కాలనీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిరుపేద దళిత కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ అండ

### గృహ నిర్మాణానికి ఆర్థిక చేయూత



**రామగిరి, జూన్ 13 నవభూమి న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సంజీవ నగర్ లో దళిత కుటుంబానికి చెందిన బెజ్జాల అనిల్-మమత కు పెద్దపెల్లి రెడ్ క్రాస్ సొసైటీ అండగా నిలిచింది. కూలీ నాలి పని చేసుకునే అనిల్ కుటుంబం పూరీ గుడిసెలో నివసిస్తుంది. ప్రతి వర్షాకాలం ఈ గుడిసెలో ఉండడం వారికి,ఇద్దరు పిల్లలకి ఇబ్బందిగా మారింది. గతంలో పక్కనే గోడల వరకు ఆగిపోయిన గృహం ఉంది. ఈ విషయంపై స్థానిక తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు లు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు తెలియజేశారు దీంతో వారు స్పందించారు. ఆ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం అందిస్తామని దాతలు ముందుకు వచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ ఎరబాటి వెంకటేశ్వర్ రావు,రెడ్ క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు,సభ్యులు మీసాల సత్యనారాయణ, పోరండ్ల పరమేశ్వర్,రేకులపల్లి శాశంక, గర్రెపల్లి సంపత్ కుమార్ వేల్పూరి సంపత్ రావు,కంకటి శ్రీనివాస్, బత్తుల రమేష్, పంపాటి శ్రీకాంత్ లు కలిసి ఇప్పటి వరకు 40 సిమెంట్ బస్తాలు, 16 రేకులు, 8 ఇనుప పైపులు, రెండు ట్రిప్పుల బ్రిక్స్, రూ. 20వేలు సుతారి ఖర్చు కింద ఇచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ కి రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాద్రాపు ప్రశాంత్, బొంగురాల రవి, కొవ్వూరి సురేష్, వేగోళపు మల్లయ్య, సందెవేన కుమార్ యాదవ్, బెజ్జాల రాజయ్య, భోగే సతీష్, లింగాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాసంలో భాగంగా వెల్చాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలచే అక్షరాభ్యాసం చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్



**మోమిన్ పేట్ (నవభూమి ప్రతినిధి)** మోమిన్ పేట్ మండలంలో శుక్రవారం నాడు బడిబాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం చేయించడం జరిగింది అందులో భాగంగా వెల్చాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లలచే అక్షరాభ్యాసం చేయించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన తెలిపారు అలాగే ప్రభుత్వ పాఠశాలకు వచ్చిన పిల్లలకు ఎటువంటి లోటు లేకుండా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చదువు చెప్పాలని టీచర్లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఎంఈఓ మల్లేశం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సురేందర్ కాంగ్రెస్ నాయకులు బోవొళ్ల విజయ్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నాల్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



**చేగుంట జూన్ 14 నవభూమి :** చేగుంట మండలం కర్నాల్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ అక్షరాభ్యాసం పొందిన విద్యార్థులు భవిష్యత్తులో మంచి విద్యాబుద్ధులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలచందర్, సంపత్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గౌతమి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేద్రంలో బడిబాట

**రామకృష్ణాపూర్-మందమర్రి-నవభూమి :** మందమర్రి పట్టణంలోని స్థానిక విద్యానగర్ సెక్టార్ 4వ అంగన్వాడి కేంద్రం లో బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం అంగన్వాడీ సూపర్వైసర్ సరిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన తల్లులకు అంగన్వాడి లో అందిస్తున్న సేవలు ,పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. 3 నుండి 5 సంవత్సరాల పిల్లలని అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తల్లులను ప్రోత్సహించారు. ఈ సంవత్సరం నుండి పూర్వప్రాదమిక విద్యకు హాజరు అయ్యే పిల్లలకి అక్షరాభ్యాసం చేపించి ర్యాలీ తీశారు. అనంతరం సిబిఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీకి శ్రీమంతాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అంగన్వాడి టీచర్ సరోజ ,గౌరీ ,ఆయమ్మ లక్మి తల్లులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల్లారా ఆలోచించండి

### మన ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలని చేర్పించండి

### బంగారు భవిష్యత్ బాటలు వేయండి

### రమణక్కపేట ప్రధానోపాధ్యాయురాలు డి. అనుషా



**మంగపేట, జూన్ 13(నవభూమి):** ప్రభుత్వ పాఠశాలలో మన విద్యార్థులను చేర్పించాలని శుక్రవారం రమణక్కపేట లో బడి బాట కార్యక్రమం వాడ వాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు డి అనుష మాట్లాడుతూ రమణక్కపేట ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నాణ్యతమైన విద్య కంప్యూటర్ ఆధారిత బోధన, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ విశాలమైన తరగతి గదులు, అనుభవగ్నైన ఉపాధ్యాయులు , వందలాది పుస్తకాలతో గ్రంథాలయాలు ఆట వస్తువులతో కూడిన గ్రంథాలయం సంస్కృతి సంప్రదాయాల విలువ విద్య, ప్రతి నెల ప్రభుత్వ వైద్యులచే వైద్య పరీక్షలు ఉచిత మధ్యాహ్న భోజనం, ప్రతిరోజు రాగిజావ ఉచిత ఏకరుప దుస్తులు ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కలవు ప్రభుత్వ పాఠశాలలో చేరండి బంగారు భవిష్యత్తు బాటలో నడవండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి, గ్రామస్తులు భాగ్యలక్ష్మి , ముత్తమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగా దశాబ్ది ఉత్సవాలు




**మంగపేట,జూన్ 13(నవభూమి):** మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉదయం అంతర్జాతీయ యోగా దశాబ్ది మహోత్సవాల్లో భాగంగా యోగ గురుజీ యోగి రాంబాబు ఆధ్వర్యంలో ( తెలంగాణ రాష్ట్ర ఆయుష్ శాఖ వారి ఆదేశానుసారం) వైద్యులు, వైద్య సిబ్బంది చేత యోగ , ధ్యానం, ప్రాణాయామం, ఆహార నియమాలతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం పట్ల అవగాహన కల్పిస్తూ యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంగపేట ప్రాథమిక కేంద్రం వైద్యులు చందా మనోజ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మంపేటలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు



**మంగపేట, జూన్ 13(నవభూమి):** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన కమిటీ శుక్రవారం తిమ్మంపేటలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ, మంగపేట మండల ఇంచార్జి ఎంపెల్లి శంకర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అనుబంధ విభాగాల నిర్మాణాలను 31వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం గా అన్ని గ్రామాలలో జెండా దిమ్మలను ఏర్పాటు చేయాలని ప్రతి గ్రామం లో నూతన గ్రామ కమిటీ వేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా గొనె అఖిల్ మాదిగ, మాదిగ కార్యదర్శి గొనె కృష్ణ, ఉపాధ్యక్షులు పూస భాను మాదిగ,గొనె విష్ణు మాదిగ, పూస వినయ్ మాదిగ, కిసరి నరేష్ మాదిగ, పూస నందు మాదిగ,గొనె అప్పారావు మాదిగ,ముఖ్య సలహాదార్లు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## సావిత్రి పూలే ప్రతిభ అవార్డులు అందించిన శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్

**మంగపేట,జూన్ 13( నవభూమి):** మంగపేట మండల కేంద్రంగా మండల విద్యాశాఖాధికారి పోడెం మేనక అధ్యక్షతన శ్రీలక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల టెన్త్, ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కళాశాలల్లో అధిక మార్కులు సాధించి మండల్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులుమండల టాపర్లకు శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్... చైర్మన్ ఈశ్వర్ చందు శర్మ బహకరణను ట్రస్ట్ సలహాదారుడు కర్రీ రామ్మోహన్ విద్యార్థులకు సావిత్రి పూలే ప్రతిభ అవార్డులు అందించారు. మంగపేట మండల కేంద్రంగా శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల టెన్త్ ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల ప్రభుత్వ కళాశాలల్లో అధిక మార్కులు సాధించి మండల్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులు ఇంటర్మీడియట్ సెకండియర్ మహ్మద్ హాష్మీ,ఇంటర్మీడియట్ ఫస్టియర్ తాలుక మధులత , టెన్త్ మహ్మద్ నుస్రత్ సత్కరించి ,సావిత్రి భాయి పూలే ప్రతిభ అవార్డులను ముఖ్య అతిథి ఎంఈఓ మేనక అందించారు. నగదు బహుమతి గా గ్రహీతకు 2000 రూ"చొప్పున బహుకరిస్తామని శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడు నూతుల ఈశ్వర్ చంద్ శర్మ వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్,క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## 4 కోట్ల 20 లక్షల రూపాయలతో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు




**రామగిరి, పెద్దపల్లి, జూన్ 13 నవభూమి న్యూస్:** శుక్రవారం పెద్దపల్లి పట్టణంలో పర్యటించిన రాష్ట్ర హౌసింగ్ రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు 4 కోట్ల 20 లక్షల రూపాయలతో నిర్మించే సమీకృత మార్కెట్ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఎలిగేడు మండలంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ ను మంత్రులు ప్రారంభించారు. పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా పోలీస్ స్టేషన్ లను మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కురిసిన వర్షాలకు పొలం పనుల్లో రైతులు బిజీ బిజీ

### ప్రారంభమైన వ్యవసాయ పనులు

### ఖరీఫ్ సీజన్‌కు అన్నదాతల కసరత్తు

### నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జన్నారం, నవభూమి :-** ఖరీఫ్ సీజన్ సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు ఈ యేడాది ముందస్తుగానే వరుణుడు పలకరించడంతో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. వంట కోసం చెనులను సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే వరి నారు మళ్ళు దున్నుకుంటున్నారు. దీంతో పంటపొలాలు రైతులు, కూలీలతో కొన్ని చోట్ల కళకళలాడుతున్నాయి. రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తుండడంతో సీడ్స్, ఎరువుల షాపులు రద్దీగా ఉంటున్నాయి. ఒకవైపు రైతులు పొలం పనుల్లో బిజీగా ఉంటూనే మార్కెట్లో దొరికే విత్తనాలపై అనుమానాలు వెలిబుచ్చుతున్నారు . గత సంవత్సరం కొందరి వ్యాపారుల మాటలు నమ్మి పలువురు గిరిజన రైతులు నష్టపోయిన సంఘటనలు ఉన్నాయి దీంతో ఇప్పటికి ప్రైవేట్ విత్తన వ్యాపారులు, కొన్ని కంపెనీల మధ్యవర్తులు తమ కంపెనీ ఎరువులను అంటగాట్టే అవకాశాలు ఉన్నాయి . కాబట్టి ఆయా శాఖల అధికారులు అన్నదాతలకు వ్యవసాయ విధానాలు, ఎరువుల వాడకం గురించి అవగాహన కల్పించాలని కోరుతున్నారు. లైసెన్సులు లేకుండా ఎరువులు, క్రిమి సంహారక మందులు విక్రయిస్తున్న షాపులపై అధికారులు చర్యలు తీసుకోవాలని రైతన్నలు అధికారులను కోరుతున్నారు.

## టిబిజికెఎస్ ఆధ్వర్యంలో అడ్రియాల అధికారులకు సన్మానం



**రామగిరి, జూన్ 13 నవభూమి న్యూస్:** అడ్రియాల గని ఆవరణలో టిబిజికెఎస్ యూనియన్ ఆధ్వర్యంలో అధికారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గని మేనేజర్ జనార్దన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా, అడిషనల్ మేనేజర్ సునీల్ మేనేజర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సెంట్రల్ డివిజన్, పిట్ లెవల్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా శాలువాలతో సన్మానించారు. బోకే అందించారు. ఈ కార్యక్రమం ఏఎల్ పి గని టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ వివి గౌడ్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ క్రాంతి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, ఉప ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, నాయకులు దేవ శ్రీనివాస్, కేశవరావు, ఎండి.షరీఫ్, సుద్దాల తిరుపతి, దాసరి మల్లేష్, మాదాసు చంద్రయ్య, తేజ, గట్టు శ్రీనివాస్, చిరంజీవి, సురేష్ సైండ్ల సత్యనారాయణ, గండి శ్రీనివాస్, వెంకటేష్,శ్రీను, రాజేష్, సందీప్, రాజశేఖర్ రెడ్డి,చంద్రశేఖర్, వినయ్, సది, టి వెంకటేష్, సుమంత్,పెరక రమేష్, సతీష్,కుమార్, చిన్నయ్య, ప్రేమ్ కుమార్, లాల్, లోకేష్, తోట రవి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మానించారు.

## తండ్రి మందలించాడని బాలుడి ఆత్మహత్య



**రామగిరి, జూన్ 13 నవభూమి న్యూస్:** తండ్రి మందలించాడని మనస్థాపం చెందిన బాలుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలోని లక్ష్మీ నగర్ నివాసముండే లెక్కల వెంకటేష్ రమాదేవి దంపతుల కుమారుడు శివశంకర్ (15), గడచిన విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాసి వేసవి సెలవుల్లో ఇంటి దగ్గరే ఉంటున్నాడు. ఈ క్రమంలో తండ్రి ఇప్పిచ్చిన నూతన ఫోన్లో తరచూ స్నాప్చాట్, ఇన్స్టాగ్రామ్ వాడితో తండ్రిదండ్రుల మాటను పెడ చెవిన పెడుతుండేవాడు. ఈ క్రమంలో ఈనెల 4న ఎప్పుడు ఫోన్ చూస్తూనే ఉంటావా తండ్రి మందలించగా మనస్తాపం చెందిన శివశంకర్ పురుల మందులు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాగిన కొంత సమయం తర్వాత పురుగుల మందు సేవించినట్లు తల్లి రమాదేవికి చెప్పగా, 108 వాహనంలో పెద్దపల్లి ఆస్పత్రికి చికిత్స కోసం తరలించి, అటు నుంచి పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆ రోజు నుండి ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న శివశంకర్ శుక్రవారం ఇంటికి వస్తున్న తరుణంలో మార్గమధ్యంలో మరణించాడు. తల్లి రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగిరి ఎస్సై చంద్రకుమార్ కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మృతదేహాన్ని తరలించారు.